:: **"సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... ::** **(16.06.2021)**

01. పల్లవి : ఎందాఁక నిద్ర నీకిదే తెల్లవారెఁ గదె ।
ఇందిరా రమణ నీవిటు మేలుకొనవే ॥ ॥ ఎందాక ॥

02. చరణం : కమలనాభుఁడ నీకు గంగాది నదులెల్ల ।
నమర మొకమజ్జనం బాయితము సేసె ।
తమితోడఁ గనకాద్రి తానే సింహాసనము ।
విమలమై యొప్పె నదే విచ్చేయవే ॥ ॥ ఎందాక ॥

03. చరణం : హరి నీకు అజుఁడు పంచాంగంబు వినిపించ ।
నిరతమగు వాకిటను నిలిచినాఁడు ।
సురలు నీయవసరము చూచుకొని కొలువునకు ।
సరవి నాయిత్తపడి సందడించేరు ॥ ॥ ఎందాక ॥

04. చరణం : కామధేనువు వచ్చె కనుఁగొనుటకై నీకు ।
శ్రీమహాదేవి నీచేలాగు కదివో ।
ఈ మహిమ శ్రీ వేంకటేశ నీకే చెల్లె ।
కామించె యన్నియునుఁ గైకొంటివిపుడు ॥ ॥ ఎందాక ॥

- - -